ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 19.10.2024 సమయం:18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. ఈనెల చివరి నాటికి రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గానికి తొలి విడతగా 3 వేల 5 వందల పైచిలుకు ఇళ్లను మంజూరు చే స్తామని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.

2. కళలు అపరిమిత స్వేచ్ఛ, క్రమశిక్షణ, వైవిధ్యం అందిస్తాయని రాష్ట్ర గవర్నర్ అన్నారు. హైదరాబాద్ సాలార్ జంగ్ మ్యూజియంలో ఏర్పాటు చేసిన - డైవర్స్ వాయిసెస్, న్యూరో డైవర్స్ కళాకారుల ప్రదర్శనను గవర్నర్ ప్రారంభించారు.

3. మార్క్ ఫెడ్ ద్వారా రాష్ట్రంలో లక్ష మెట్రిక్ టన్నుల మొక్కజొన్నను కొనుగోలు చేయడానికి నాఫెడ్ అంగీకరించింది.

4. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసులు చేపడుతున్న చేయూత కార్యక్రమం సత్ఫలితాలనిస్తోంది.

**PONGULETI:**

ఈనెల చివరి నాటికి రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గానికి తొలి విడతగా 3 వేల 5 వందల పైచిలుకు ఇళ్లను మంజూరు చే స్తామని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. వచ్చే నాలుగు సంవత్సరాలలో రాష్ట్రంలో అర్హులైన పేదవారందరికి ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో గోషామహల్ నియోజకవర్గానికి చెందిన లబ్దిదారులకు డబుల్ బెడ్ రూమ్

ఇళ్లను మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని చెప్పారు. కాగా, గత ప్రభుత్వం పేదలను నిర్లక్ష్యం చేసిందని ఆయన విమర్శించారు. మరోవైపు ప్రతిపక్షాల నిరంతర దాడులు, ప్రభుత్వ కార్యక్రమాలను నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నిస్తున్నాయని రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు రాజాసింగ్, గణేశ్, ఎమ్మెల్సీలు బల్మూరి వెంకట్, రహ్మత్ బేగ్, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, తదితరులు పాల్గొన్నారు.

DESK

**GOVERNOR:**

హైదరాబాద్ సాలార్ జంగ్ మ్యూజియంలో ఏర్పాటు చేసిన - డైవర్స్ వాయిసెస్ , న్యూరో డైవర్స్ కళాకారుల కళా ప్రదర్శనను గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఈ ఉదయం ప్రారంభించారు. కేంద్ర సాంస్కృతిక శాఖ , సాలార్ జంగ్ మ్యూజియం అధ్వర్యంలో ఆర్ట్ సాంక్చురీ ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శనలో న్యూరలాజికల్ సవాళ్ళను ఎదుర్కొంటున్న పలువురు కళాకారులు వంద పైగా కళా రూపాలను ప్రదర్శనకు ఉంచారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ , అద్భుతమైన కళా ప్రదర్శనను చూసే అవకాశం డైవర్స్ వాయిసెస్ తో లభించిందని అన్నారు. కళలు అపరిమిత స్వేచ్ఛ , క్రమశిక్షణ, వైవిధ్యం అందిస్తాయని, అదే భారతీయ సాంస్కృతిక వైవిధ్య సంపదని పేర్కొన్నారు. కళాకారులు తమ భావనలను అద్భుతంగా వ్యక్తీకరించారనీ , మాటలకు అందని అనుభవాన్ని సందర్శకులకు ఈ ప్రదర్శన అందిస్తుందని పేర్కొన్నారు.

MSL

**PROCUREMENT:**

రాష్ట్రంలో మొక్కజొన్న సాగు విస్తీర్ణం 5 లక్షల 46 వేల 865 ఎకరాల్లో ఉందని, ఈ ఖరీఫ్ పంట కాలంలో 9 లక్షల 63 వేల 102 మెట్రిక్ టన్నుల దిగుబడి మార్కెట్లోకి వచ్చే అవకాశం ఉందని మార్క్ ఫెడ్ MD V. శ్రీనివాసరెడ్డి తెలి పారు. ప్రస్తుతం మొక్కజొన్న కనీస మద్దతు ధర

క్వింటాల్‌కు 2 వేల 225 రూపాయలుగా కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని ఒక ప్రకటనలో తెలిపారు. అయితే కొన్ని ప్రాంతాల్లో సగటు మార్కెట్ ధర కనీస మద్దతు ధర కంటే వంద రూపాయలు తక్కువగా ఉంటుందని పేర్కొన్నారు. మొక్కజొన్న రైతులను ఆదుకునేందుకు మార్క్‌ఫెడ్ ద్వారా రాష్ట్రంలో లక్ష మెట్రిక్ టన్నుల మొక్కజొన్నను కొనుగులు చేయడానికి నాఫెడ్ అంగీకరించిం ది. ఇందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 100 మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను నాఫెడ్ తరపున కొనుగోలు చేయడానికి అన్ని చర్యలు తీసుకో నున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో అదనంగా వచ్చిన దిగుబడిని మద్దతు ధరకు కొనడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు శ్రీనివాసరెడ్డి తెలిపారు.

PN

CABINET MEETING:

ఈనెల 23న జరగాల్సిన కేంద్ర మంత్రి వర్గ సమావేశం 26వ తేదికి వాయిదా పడింది. రాష్ట్ర సచివాలయంలో 26వ తేది సాయంత్రం ఈ సమావేశం జరుగుతుందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఒక ప్రకటనలో తెలిపారు.

PN

**BANDI SANJAY:**

హైదరాబాద్ లో గ్రూప్ -1 అభ్యర్థులపై పోలీసుల లాఠీ చార్జిని వ్యతిరేకిస్తూ, జివో నంబర్ 29 రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కేంద్ర హోం శాఖ సహాయమంత్రి బండి సంజయ్ నిరసన చేపట్టారు. కాగా, ఎస్సీ, ఎస్టీ, బిసి రిజర్వేషన్లను అడ్డుకుంటున్న జీవో 29ని రద్దు చేయాలని గత మూడు రోజులుగా కొందరు అభ్యర్థులు నిరసనలు చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అవలంభిస్తున్న తీరును విమర్శిస్తూ ట్యాంక్ బండ్ వద్ద నిరుద్యోగ యువతతో బైటాయించి నిరసన తెలిపారు. కేంద్ర మంత్రికి మద్దతుగా వేలాది మంది నిరుద్యోగులు, గ్రూప్ 1 ఆశావహులు తరలివచ్చారు. కొంత మంది అభ్యర్థులు గ్రూప్ -1 పరీక్షలను రీ షెడ్యూల్ చేయాలని కోరారు. మరోవైపు బిఆర్ఎస్ పార్టీ నేతలు, మాజీ మంత్రి శ్రీనివాస గౌడ్, ప్రవీణ్

కుమార్, దాసోజ్ శ్రవణ్ గ్రూప్ -1 అభ్యర్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ర్యాలీ చేపట్టారు. పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ ని బిజెపి పార్టీ కార్యాలయానికి తరలించారు.

SDP

<u>హరీష్ రావు</u>

ప్రభుత్వం తెచ్చిన జి.ఒ 29 వల్ల ఎస్.సి , ఎస్.టి. బి.సి మైనారిటీ వర్గాలకు అన్యాయం జరుగుతుందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. ఈరోజు మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. నిరుద్యోగ యువతపై కాంగ్రెస్ ప్రభుత్వం జరిపిన దాడిని, అక్రమ అరెస్టులను ఖండించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం రిజర్వేషన్ల అమలులో రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకంగా నడుచుకుంటుందని ఆరోపించారు.

పిటిసి, సిద్దిపేట

**<u>DGP:</u>**

గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షల నిర్వహణ విషయంలో ఇప్పటికే హైకోర్టు ఆదేశాలు జారీ చేసినప్పుడు, నిరసన తెలుపుతున్న గ్రూప్-1 అభ్యర్థులు చట్టపరమైన మార్గాలను ఎన్నుకోవాలని డీజీపీ డాక్టర్ జితేంద్ర కోరారు. హైదరాబాద్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆయన..... త్వరలో జరగనున్న గ్రూప్-1 మెయిన్స్ కు పోలీసు బందోబస్తు కోసం అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.

MSL

**BANDH**

ప్రార్థనా స్థలంలో విగ్రహాన్ని ధ్వంసం చేయడాన్ని నిరసిస్తూ సికింద్రాబాద్ జోన్ లో ఈరోజు బంద్ చేపట్టారు. కొన్ని మత సంస్థల పిలుపు మేరకు విహెచ్పి, బజరంగ్ దళ్, భారతీయ జనతా పార్టీలు కుమ్మరివాడి లో నిరసన చేపట్టాయి. రాళ్లు విసిరిన ఆందోళనకారులపై పోలీసులు

లాఠీ ఛార్జ్ చేశారు. కాగా, గత సోమవారం ఒక వ్యక్తి ప్రార్థనా స్థలంలోకి చొరబడి విగ్రహాన్ని ధ్వంసం చేయడంతో ఉద్రిక్తత నెలకొంది. అప్పటి నుంచి పోలీసులు అదనపు బలగాలను మోహరించడంతో న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ మితవాదులు ఆ ప్రాంతంలో నిరసన, బంధు కు పిలుపునిచ్చారు.

SDP

**SANGAREDDY**

సంగారెడ్డి జిల్లాలోని సదాశివపేటలో హిందూ సంఘాల ఆధ్వర్యంలో ఒక ఆలయంలో విగ్రహం ధ్వంసం చేసినందుకు నిరసనగా ఈరోజు భారీ ర్యాలీ నిర్వహించారు. పట్టణంలో స్వచ్ఛందంగా బంద్ నిర్వహించారు. ఇటీవల సదాశివపేట మండలంలోని కంబాలపల్లి గ్రామంలోని వేంకటేశ్వరస్వామి ఆలయం ఎదుట ఉన్న ఏనుగా విగ్రహాలను ధ్వంసం చేశారు. వరుస ఘటనల నేపథ్యంలో హిందూ సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ నిరసన ర్యాలీ , బంద్ నిర్వహించాయి. బాధ్యలను కఠినంగా శిక్షించాలని పోలీసులకు వినతిపత్రం అందజేశారు.

పిటిసి, సంగారెడ్డి

**SADBHAVANA:**

34వ రాజీవ్ గాంధీ సద్భావన యాత్ర సంస్మరణ దినం ఈరోజు హైదరాబాద్ లోని, చారిత్రాత్మక ప్రదేశం చార్మినార్ వద్ద కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మాజీ మంత్రి గీతారెడ్డి కి రాజీవ్ గాంధి సద్భావన అవార్డును ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ... గాంధి కుటుంబం దేశానికి చేసిన సేవలు, త్యాగాలను గుర్తు చేసుకున్నారు. మరోవైపు బిజెపి హిందువులు, ముస్లింల మధ్య మత విద్వేంశాలను పెంచి విభజన రాకీయాలకు పాల్పడుతుందని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

**PN**

**<u>ఆపరేషన్ చేయూత</u>**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసులు చేపడుతున్న ఆపరేషన్ చేయూత కార్యక్రమం సత్ఫలితాలన్నిస్తోంది. ఈరోజు జిల్లా పోలీసులు మరియు 141 సిఆర్పిఎఫ్ పోలీసుల ఎదుట మావోయిస్టు పార్టీకి చెందిన ఇద్దరు ఏరియా కమిటీ సభ్యులు, ఒక దళ సభ్యుడు స్వచ్ఛందంగా లొంగిపోయారు. ఈ ముగ్గురు.. గత ఐదు సంవత్సరాలుగా మావోయిస్టు కార్యకలాపాల్లో పాలుపంచుకున్నట్లు పోలీసు అధికారులు తెలిపారు. లొంగిపోయిన ఒక్కొక్కరిపై నాలుగు లక్షల రివార్డు కూడా ఉందని అధికారులు చెప్పారు. లొంగిపోవాలనుకునే మావోయిస్టులు నేరుగా గాని.. కుటుంబ సభ్యుల ద్వారా గాని దగ్గర్లోని పోలీస్ స్టేషన్ను సంప్రదించాలని జిల్లా పోలీసులు కోరారు.

పిటిసి, భద్రాద్రి కొత్తగూడెం

**జూపల్లి కృష్ణారావు**

కల్వకుర్తి నుంచి నంద్యాల వరకు చేపడుతున్నాం 167-కె జాతీయ రహదారి నిర్మాణం పనులను రాష్ట్ర ఎక్సైజ్ మరియు పర్యాటక , శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పరిశీలించారు. కొల్లాపూర్ నుంచి చౌటబెట్ల గ్రామానికి వెళ్ళే దారిలో ఫ్లైఓవర్ ఎత్తు తక్కువగా ఉండటంతో భవిష్యత్తులో వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఉంటాయని , అందువలన దాని ఎత్తు పెంచాలని మంత్రి జూపల్లి కృష్ణారావును చౌటబెట్ల గ్రామ ప్రజలు కోరారు. దీనిపై స్పందించిన మంత్రి ఫ్లై ఓవర్ ఎత్తు పెంచాలని అధికారులను ఆదేశించారు.

పిటిసి, నాగర్ కర్నూల్

**కరీంనగర్**

కరీంనగర్ జిల్లా కొత్తపల్లి నుండి సిద్ధిపేట జిల్లా హుస్నాబాద్ వరకు రాజీవ్ రహదారి 4 లైన్ల విస్తరణ కోసం ఫేజ్ 2 లో భాగంగా 77.20 కోట్లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ అయినట్లు రాష్ట్ర రవాణ, బిసి సంక్షేమ శాఖ మంత్రి ఒక ప్రకటనలో తెలిపారు. దశాబ్దాలుగా ఇబ్బందులు పడుతున్న కొత్తపల్లి నుండి హుస్నాబాద్ వెళ్ళే ప్రయాణికుల సమస్యలు తీర్చే విదంగా జిఓ

జారీ చేసేల కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకి ,రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రభాకర్ ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. కరీంనగర్ నుండి హుస్నాబాద్ వైపు వచ్చే రోడ్ల సమస్యలు పరిష్కారం అవుతుండడంతో నియోజకవర్గం ప్రజలు కూడా హర్షం వ్యక్తం చేస్తున్నారు.

పిటిసి, కరీంనగర్

**ALL INDIA RADIO: HYDERABAD**
**REGIONAL NEWS BULLETIN 19th Oct, 2024**
**SDP: MGL PAGE NO: 01**

**PROCUREMENT**: Telangana Markfed,Managing Director V Srinivasa Reddy said during the current monsoon season, the area under maize cultivation in the State is 5,46,865 acres, with an estimated crop yield of 9,63,102 metric ton (MTs). In a statement issued today, Srinivas Reddy noted that the minimum support price (MSP) for maize, set by the Union Government is 2,225 rupees per quintal. However, the average market price in some areas is falling slightly below the MSP by 100 rupees. To support maize farmers, NAFED has agreed to procure 1 lakh MTs of maize from Telangana through Markfed at the MSP. As part of this effort, 100 maize procurement centers will be established across the State. He assured that the State government is prepared to purchase any additional yield at the support price to ensure farmers receive fair compensation for their produce. PN--11

**PONGULETI**: State Revenue and Housing Minister Ponguleti Srinivasa Reddy announced that by the end of this month, over 3,500 houses will be sanctioned in the first phase for each constituency in the State. He said this is part of the State’s broader goal of providing Indiramma houses to all eligible poor families over the next four years. Speaking at an event held at the Hyderabad District Collectorate office, where double-bedroom houses were handed over to beneficiaries from the Goshamahal constituency, The Minister said that the government is making sincere efforts to ensure every deserving family benefits from this housing initiative. He criticized the previous government, accusing it of neglecting the poor. Transport Minister Ponnam Prabhakar criticized the opposition’s constant attacks, accusing them of attempting to derail government's initiatives. MLAs Raja Singh, Ganesh, MLCs Balamuri Venkat, Rahmat Baig, and Hyderabad Collector Anudeep Durashetti were among those who participated in the program. DESK--13

**BJP**: Union Minister and State BJP President Kishan Reddy has vowed to fight until the poor receive their rightful entitlements. Speaking to the media after visiting the Musi River catchment area in Ramdevguda, in Langar House division

today, the Union Minister criticized the Congress government for demolishing homes of poor residents under pretext of Musi River beautification. He condemned the government's decision to remove poor residents. He warned that the BJP would not tolerate any attempts to demolish the houses of the underprivileged in the name of beautification. PN---7---31

-

**ALL INDIA RADIO: HYDERABAD**

**REGIONAL NEWS BULLETIN 19th Oct, 2024**

**SDP: MGL** **PAGE NO: 02**

**BANDI SANJAY**: Union Minister of State for Home Affairs Bandi Sanjay Kumar staged a protest march against police lathi charge on Group-1 candidates and demanding repeal of G.O. 29 in Hyderabad. A few candidates have been protesting for the past three days, demanding repeal of G.O. 29, which they claim obstructs SC, ST, and BC reservations. Sanjay criticized the Congress government's heavy-handed approach and joined the unemployed youth in their sit-in protest on the road at Tank band. Thousands of unemployed people and Group-1 aspirants gathered to support the Union Minister. A few Group-1 aspirants also demanded rescheduling of the Group-1 exams. The BRS party leaders including former Minister Srinivas Goud, Praveen Kumar and Dasoju Sravan also took protest rallies demanding justice to Group-1 aspirants. The Police took into custody and shifted them. Union Minister Bandi Sanjay was shifted to BJP party office.SDP-12

**KTR**: BRS Working President and former Minister K T Rama Rao lauded former Chief Minister K Chandrasekhar Rao for initiating the construction of Sewage Treatment Plants which have played a pivotal role in converting sewage water into clean water for the Musi River. Speaking to the media after inspecting the country's largest STP at Nagole today, the former Minister emphasized the significant improvement in water quality flowing into the Musi as a result of the efforts of the previous BRS government. He criticized the previous Congress and TDP governments for their negligence, stating that their mismanagement turned Musi into a cesspool. –8 - PN

**BANDH**: A Bandh was observed in Secunderabad Zone protesting against desecration of idol at a place of worship. A protest was held at a place of worship in Kummarwadi, where members of VHP, Bajrang Dal and Bharatiya Janata Party (BJP). The Police resorted to Lathi being charged against a crowd for allegedly throwing stones at them. It may recalled tension heightened in the area after a man barged into the place of worship on Monday and damaged the idol. Since then right-wing groups have called for protests and bandhs in the area demanding justice in the police deployed additional forces. SDP–8---59

-

**ALL INDIA RADIO: HYDERABAD**
**REGIONAL NEWS BULLETIN 19th Oct, 2024**
**SDP: MGL PAGE NO: 03**

**WEATHER**: Thunderstorms accompanied by lightning and gusty winds are likely to occur at isolated places in Telangana during the next 24 hours. The Meteorological Centre said in its daily weather report today that thunderstorms accompanied by lightning and gusty winds are likely to occur at isolated places in all the districts of the State tomorrow and day after. The report added that rain occurred at one or two places during the last 24 hours. PN---6

**CABINET MEETING**: The State Cabinet meeting scheduled for 23rd of this month, has been rescheduled to 26th of this month. The meeting will take place at the Secretariat in the evening, according to a statement issued by Chief Secretary Santhi Kumari. PN-3

**GOVERNOR**: State Governor, Jishnu Dev Varma inaugurated an exhibition featuring artworks by neurodiverse (intellectually challenged) artists at the Salar Jung Museum today. The unique exhibition, titled "Diverse Voices: Art Beyond Boundaries," is supported by the Salar Jung Museum under the Ministry of Culture. It showcases around 100 artworks by neurodiverse artists from various parts of the country. Addressing the gathering, Governor Varma expressed his deep appreciation for the efforts of the neurodiverse artists, noting that art should be experienced rather than explained. The Governor added that the artworks on display reflect the divine spark within these special artists. Ashish Goyal, Director of Salar Jung Museum, said “Diversity, equity, and inclusivity are the museum's guiding principles. He said the exhibition serves as an essential platform for neurodiverse artists to present their unique perspectives to the public. MSL-12

**SADBHAVANA**: The 34th anniversary of Rajiv Gandhi Sadbhavana Yatra was held at the historic Charminar today. On the occasion Former minister Dr J. Geetha Reddy was conferred with the Rajiv Gandhi Sadbhavana Award. Speaking on the Chief Minister Revanth Reddy recalled the services and sacrifices of Gandhi family to the nation, Irrigation Minister Capt N Uttam Kumar Reddy warned citizens against the BJP's divisive politics, accusing it of fostering communal tensions between Hindus and Muslims. PN-7-87

**ALL INDIA RADIO: HYDERABAD**
**REGIONAL NEWS BULLETIN 19th Oct, 2024**
**SDP: MGL PAGE NO: 04**

**EARLY BISON ROAD SAFETY**: Bison Division of Indian Army has held a Road Safety Conclave in Hyderabad this evening. General Officer Commanding, Bison Division 54 Infantry division Major General Akhilesh Kumar and other senior officials and men of the division and their family members witnessed the roadshow. The conclave included demonstration of road safety precautions and dos and don'ts of traffic rules. The conclave highlighted the importance of following the traffic rules and the fallout of its violations. ----- MSL

**HEADLINES**

1. State Housing Minister Ponguleti Srinivasa Reddy announced by the end of this month, over 3,500 houses will be sanctioned in the first phase for each constituency in the State.
2. Governor Varma appreciated efforts of the neuro diverse artists, noting that art should be experienced rather than explained. Inaugurates neurodiverse art exhibition.
3. NAFED to procure 1 lakh MTs of maize from Telangana through Markfed at the MSP.
4. BRS working President says previous Congress and TDP government's negligence and mismanagement turned Musi into a cesspool

**ORDER:** PONGULETI – GOVERNOR – PROCUREMENT-BANDI SANJAY – DGP-CABINET MEETING – **BREAK-** BANDH-SADBHAVANA – KTR – BJP – BISON ROAD SAFETY-WEATHER-– OTHER ITEMS IF ANY….

**DGP:** DGP Dr Jitendra today said the Group -I aspirants should take up legal courses after the high court gave its direction on conduct of Group-1 main exams. Responding to a question during a press conference in Hyderabad, DGP said the police is making all arrangements for the bandobast for the upcoming Group-I mains and adequate measures have been taken to ensure smooth conduct of the Group I mains exam. MSL